పల్లె ముంగిట సత్వర సేవలు

- ఎక్కడికక్కడ ప్రజాసమస్యలు పరిష్కారం
- సచివాలయ వ్యవస్థతో తప్పిన వ్యయప్రయాసలు
- వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందజేత



74 ఉడేగోళం గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం

గుమ్మఘట్ట: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. అర్హత ఉంటే చాలు.. పార్టీలకతీతంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఎక్కడికక్కడ ప్రజా సమస్యలు పరిష్కరింపజేస్తూ, సంక్షేమ పథకాలను పారదర్శకంగా వర్తింపజేస్తున్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు వ్యయప్రయాసలు తప్పాయి. నియోజకవర్గంలోని రాయదుర్గం రూరల్, అర్బన్, గుమ్మఘట్ట, కణేకల్లు, డీహీరేహాళ్, బొమ్మనహాళ్ మండలాల వ్యాప్తంగా 72 గ్రామ సచివాలయాలు, 55 వైఎస్సార్ విలేజ్ హెల్త్ సెంటర్లు,72 ఆర్బీకే కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కో గ్రామ సచివాలయం భవన నిర్మాణానికి రూ.40 లక్షలు వెచ్చించారు. ప్రస్తుతం 41 గ్రామ సచివాలయ భవనాలు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 96 సచివాలయాల్లో 1,038 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా, 1,275 మంది వలంటీర్లు 547 రకాల నాణ్యమైన సేవలను ప్రజలకు అందిస్తున్నారు. వైఎస్సార్ విలేజ్ సెంటర్ల భవన నిర్మాణానికి రూ.17.50 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఇప్పటికే 25 భవనాలు పూర్తి కాగా, మిగిలినవి వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.

ఆర్బీకే భవన నిర్మాణానికి రూ.21.40 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే 54 పూర్తి కాగా మిగిలిన వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయి.

ఇంటి వద్దనే సేవలు



గ్రామ సచివాలయాల్లో అన్ని రకాల సేవలూ సక్రమంగా అందుతున్నాయి. వేరుశనగ విత్తనాలు, రసాయన ఎరువుల కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు. నయాపైసా ఖర్చు లేకుండా, సమయం వృథా కాకుండా ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఆధార్ కార్డులతో పాటు అనేక సేవలు గ్రామ సచివాలయాల్లోనే పరిష్కారమవుతాయి. జగనన్న పాలనను అందరూ మెచ్చుకుంటున్నారు.

– నాగేంద్రప్ప, కలుగోడు గ్రామం

చాలా సంతోషంగా ఉంది



ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సత్వర సేవలు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రజలు సమస్యలతో సచివాలయానికి వచ్చినప్పుడు, వాటిని తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ప్రభుత్వం కల్పించిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్దేశించిన గడువులోపు సేవలు అందిస్తున్నాం. గ్రామ సచివాలయంలో ప్రభుత్వ కొలువు దొరికినందుకు సంతోషంగా ఉంది.

– పాలయ్య, డిజిటల్ అసిస్టెంట్, భూపసముద్రం గ్రామ సచివాలయం

శరవేగంగా నిర్మాణం



గ్రామ సచివాలయాలు, ఆర్బీకే కేంద్రాలు, విలేజ్ హెల్త్ సెంటర్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నాం. ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా భవనాలను వేగవంతంగా నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నాం. నిర్మిస్తున్న భవనాలకు బిల్లులు పెండింగ్ లేకుండా చూస్తున్నాం. క్వాలిటీలో రాజీ పడకుండా నాణ్యతగా పనులను చేయిస్తున్నాం. మిగిలిన భవనాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం.

– రామమోహన్‌రెడ్డి, పీఆర్ డీఈఈ, రాయదుర్గం

సజావుగా గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష


ఎస్వీజీఎం డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ డాక్టర్ రాణీ సుస్మిత

కళ్యాణదుర్గం: పట్టణంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణను ఆర్డీఓ డాక్టర్ రాణీసుస్మిత పరిశీలించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బోరంపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రాలను ఆర్డీఓ తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో జరిగిన పరీక్షలకు 1,302 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, 1,106 మంది హాజరయ్యారు. 196 మంది గైర్హాజరయ్యారు. డీఎస్పీ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలో ఏర్పాటు చేసిన 7 కేంద్రాల్లో గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష ఆదివారం సజావుగా జరిగింది. పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాల, టీజీ తిలక్ మున్సిపల్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, 74 ఉడేగోళంలోని కేటీఎస్ డిగ్రీ కళాశాలలో గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష జరిగింది. ఉదయం 10:30 గంటల నుంచి 1 గంట వరకు పరీక్ష జరిగింది. మొత్తం 7 కేంద్రాల్లో 1,676 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 1,234 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 442 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. రూట్ ఆఫీసర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్రాలను పర్యవేక్షించారు.

ఉరవకొండ: పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాల, వివేకానంద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,284 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, 937 మంది పరీక్షలకు హాజరయ్యారు. 347 మంది గైర్హాజరయ్యారు. ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

టీడీపీ శకం ముగియడం ఖాయం

- నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి


17వ వార్డులో సంక్షేమ లబ్ధి వివరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జనరంజక పాలనలో టీడీపీ శకం ముగియడం ఖాయమని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 16,17 వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు కౌన్సిలర్ తాశ సాబిరాబీ, వార్డు ఇన్‌చార్జ్ గంగాధర్, పార్టీ శ్రేణులు, కౌన్సిలర్లతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకోవాలని కోరారు.

చంద్రబాబు చేసింది శూన్యమే..

14 ఏళ్ల పాలనలో మూడుసార్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసింది శూన్యమేనని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. అన్ని వర్గాలను అక్కున చేర్చుకొని నవరత్నాలతో 99 శాతం హామీలు నెరవేర్చి పేదలకు మంచి చేస్తున్న ఏకైక నేత సీఎం వైఎస్ జగన్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసులు, పెద్ద వన్నూరుస్వామి, ఫక్రుద్దీన్, ఐనాపురం మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, బషీర్ అహ్మద్, నిజాముద్దీన్, గోరంట్ల సత్యనారాయణ, కొలిమిఆనంద్, బషీర్, బుజ్జి పాల్గొన్నారు.

నేడు మెట్టు పర్యటన

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం మధ్యాహ్నం పర్యటిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు.

జనం మెచ్చిన నాయకుడు విశ్వేశ్వరరెడ్డి


మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


ఉరవకొండలో స్వీట్లు పంపిణీ చేస్తున్న పార్టీ నేతలు

ఉరవకొండ/వజ్రకరూరు/కూడేరు: జనం మెచ్చిన గొప్ప నాయకుడు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో చేరుకొని విశ్వేశ్వరరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉరవకొండ క్లాక్‌టవర్ వద్ద భారీ కేక్‌ను పార్టీ మైనార్టీ విభాగం నాయకుల ఆధ్వర్యంలో కట్ చేశారు. వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు తేజోనాథ్, పీఏసీఎస్ చైర్మన్ వడ్లషేక్షావలి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా,కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్లసలీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మూలగిరిపల్లి ఓబన్న, మైనార్టీ విభాగం నాయకులు బెళగల్ షమ్ము, పామిడినూర్, ఆసీఫ్, వన్నూర్‌సాబ్, అయ్యర్‌దాదు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, అన్వర్, చేనేత విభాగం నాయకులు చెంగలమహేష్, సాధుకుల్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు. కూడేరు మండల ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల వైఎస్సార్ సీపీ నేతలు, అనుబంధ సంఘాల నేతలు అనంతపురంలోని ఆయన స్వగృహంలో కలిసి బొకేలు ఇచ్చి, శుభాకాంక్షలు తెలియజేశారు.

పార్థసారథికి టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారతాం

కళ్యాణదుర్గం: పెనుకొండలో బీకే పార్థసారథికి టికెట్ ఇవ్వకపోతే కురబలందరం పార్టీ మారేందుకు కూడా వెనుకాడబోమని కళ్యాణదుర్గం కురుబలు టీడీపీ అధినేత చంద్రబాబుకు హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం కురుబ సంఘం నాయకులు, మాజీ సర్పంచులు దండు సత్యనారాయణ, కె.శివన్న, హనుమంతప్ప, మాజీ కురబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ నాగిరెడ్డిపల్లి రామాంజనేయులు, కురుగోడ్ తదితరులు ఓ ప్రకటన విడుదల చేశారు.

శివమాలధారుల పాదయాత్ర

కూడేరు: చోళసముద్రానికి చెందిన శివమాలధారులు శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం కాలినడకతో బయల్దేరారు. తొలుత జోడు లింగాల క్షేత్రంలో పూజలు చేయించారు.

నాగ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

వజ్రకరూరు: వెంకటాంపల్లిపెద్ద తండాలో ఆదివారం నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ప్రారంభమయ్యాయి. గంగపూజ, గోపూజ, అఖండ దీపారాధన, గణపతిపూజ, గౌరీపూజ, పుణ్యాహవాచనం, రక్షా బంధనం, నవగ్రహ అష్టదిక్పాలక, ప్రధాన కలశస్థాపన, అంకురార్పణ పూజలు నిర్వహించారు.

వైభవంగా బగళాముఖిదేవి రథోత్సవం


వెలిగొండలో బగళాముఖి దేవి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఉరవకొండ: మండలంలోని వెలిగొండలో వెలసిన బగళాముఖి అమ్మవారి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని భక్తులు ఊరేగింపుగా తీసుకొచ్చి రథోత్సవంలో ఉంచి, రథాన్ని లాగారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాక, కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. రతోత్సవంలో ఎంపీపీ నరసింహులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా బూదిగుమ్మ రథోత్సవం

బెళుగుప్ప: మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం బూదిగుమ్మలో రథోత్సవంలో భాగంగా ఆంజనేయ స్వామి తిరునాల ఆదివారం వైభవంగా జరిగింది. చివరిరోజు వేల మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ సమీపంలోని పెన్నానది, జీడిపల్లి రిజర్వాయర్‌లలో భక్తులు గంగపూజలు చేసి పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం స్వామిని దర్శించుకున్నారు. దాతలు బళ్లారి వెన్నపూస వంశ కుటుంబ సభ్యులు, కుమ్మతి త్రిలోక్‌రెడ్డి, జెడ్పీటీసీ మమత దంపతులు, జీమానింటి కేశవరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రామసాగరం గ్రామంలో జెడ్పీటీసీ మమత, త్రిలోక్‌రెడ్డి దంపతులు, సర్పంచ్ రామకృష్ణమ్మ, ఎంపీటీసీ వీరబొమ్మన్న, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉచిత నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు.


బూదిగుమ్మ తిరునాళ్లలో అన్నదాన కార్యక్రమం


ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

క్లుప్తంగా

కుందుర్పిలో ఎంపీ పర్యటన


తెనగల్లులో బాధితులతో మాట్లాడుతున్న ఎంపీ రంగయ్య

కుందుర్పి : మండలంలోని మలయనూరు ఆంజనేయస్వామి జాతరలో ఎంపీ రంగయ్య పాల్గొన్నారు. అంతకుముందు ఆయన తెనగల్లులో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి తీవ్రంగా గాయపడిన బండన్న , భీమరాజు తదితరులను ఆదివారం పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , జెడ్పీటీసీ రాధాస్వామి , ఎంపీపీ కమలమ్మ , మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్‌లు గోవిందమ్మ, వరలక్ష్మి, నాయకులు ఓబన్న, పెద్దరాజు, శ్రీనివాసులు , లింగప్ప, తిప్పేస్వామి, గోళ్లసూరి, దొణస్వామి , తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చడమే ధ్యేయం

బొమ్మనహాళ్: గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు అన్నారు. మండలంలోని దర్గాహొన్నూరులో కొద్దిరోజులుగా ఉన్న నీటి సమస్య సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి చొరవతో పరిష్కారమైంది. మండలంలోని దర్గాహొన్నూరులో ఆదివారం ఏర్పాటు చేసిన తాగునీటి బోరును నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణ, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్డింగ్ షాపుల యజమానుల యూనియన్ ఏర్పాటు


కార్యవర్గాన్ని ఎంపిక చేస్తున్న వెల్డింగ్ షాపుల యజమానులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని వెల్డింగ్ షాప్ యజమానుల యూనియన్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని బళ్లారి రోడ్డు ఈద్గా మైదానంలో షాపుల యజమానులు సమావేశమై, యూనియన్ ఏర్పాటుపై చర్చించారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఆర్‌జీ సమీవుల్లా ఖాన్, సత్యనారాయణ, ఇబ్రహీం, ఖాసింపీరా, బట్టి రహంతుల్లా, కమిటీ అధ్యక్షుడిగా బి.ఖాసీం, ఉపాధ్యక్షుడిగా రేకులకుంట ఖాజాహుస్సేన్, కార్యదర్శిగా జప్రుల్లాఖాన్, సహాయ కార్యదర్శిగా పీరా, కోశాధికారిగా కణేకల్లు భాస్కర్, సభ్యులుగా మహమ్మద్ షఫీ, సయ్యద్ షరీఫ్, సత్తార్, ఇబ్రహీం, షఫీ, చమ్మా ఇమ్రాన్, జబీవుల్లాను ఎన్నుకున్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి


ఇంటింటా ప్రచారం చేస్తున్న గిరిజన విభాగం నాయకులు

వజ్రకరూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదించాలని గిరిజన విభాగం నాయకులు ప్రచారం చేశారు. ఆదివారం మండలంలోని వెంకటాంపల్లి చిన్నతండాలో గిరిజన విభాగం ఆధ్వర్యంలో కార్యకర్తలు,నాయకులు,అభిమానులు ప్రచారం చేశారు.

నేటి నుంచి హజరత్ సయ్యద్ జాఫర్ షా వలి ఉరుసు

రాయదుర్గంటౌన్: పట్టణ సమీపంలో కొండపై వెలసిన హజరత్ సయ్యద్ జాఫర్ షా వలి దర్గా 306వ ఉరుసు ఉత్సవాలు 26 నుంచి 29 వరకు జరగనున్నాయి. మంగళవారం తెల్లవారు జామున గంధ మహోత్సవం, రాత్రి ఖవ్వాలి కార్యక్రమం, బుధవారం తెల్లవారు జామున షంషేర్ ఉత్సవం, గురువారం జియారత్ కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎస్.ఇబ్రహీం, టీపు అహ్మద్‌ఖాన్, అల్లాబకాష్, రఫీక్, సలీం భాష, రియాజ్, ముర్షద్‌పీరా, రెహమాన్‌పీరా తదితరులు కోరారు.

ఘనంగా షబ్ ఏ బరాత్ వేడుకలు


రామనగర్‌లోని ఈద్గా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కణేకల్లు: కణేకల్లులో షబ్ ఏ బరాత్ వేడుకలను ముస్లింలు ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. షబ్ ఏ బరాత్ (బడీ రాత్)ను పురస్కరించుకొని జామీయా మసీద్, ఈద్గా మసీద్, నూరానీ మసీద్, ఫిర్దోస్, మక్కా మసీద్ తోపాటు పలు మసీదుల్లో రాత్రంతా జాగరణ చేశారు. మస్జీద్‌లో ప్రత్యేక నమాజ్, బయాన్, దువాలు చేశారు. హఫీజ్, మౌలానాలు మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను వివరించారు.

ఏటి గంగమ్మా.. సల్లంగ చూడమ్మా!


గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు (ఇన్‌సెట్‌లో) అలంకరణలో ఏటి గంగమ్మ

ఉరవకొండ: ఏటి గంగమ్మకు పూజలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనృసింహస్వామి ఆలయ సమీపంలోని పెన్నానది ఒడ్డున వెలసిన ఏటి గంగమ్మ ఆలయం భక్తులతో పోటెత్తింది. భక్తులు వనభోజనాలు చేసి, అనంతరం లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, గుంతకల్లు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వై.భీమిరెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యురాలు ఆకుకూర వనజాక్షి, ఆకుకూర నాగరాజు అన్నదానం చేశారు.

దశభుజ మహా గణపతికి విశేష పూజలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఆత్మకూరు వీధిలో


పూజలందుకున్న దశభుజ మహా గణపతి

వెలసిన దశభుజ మహాగణపతికి ఆదివారం విశేష పూజలు జరిగాయి. ప్రతి ఆదివారం స్వామికి అభిషేకం, పూజలు నిర్వహిస్తారు. స్వామి దర్శనానికి స్థానిక భక్తులే కాక కర్ణాటక నుంచి కూడా అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

కుప్పకూలిన రథం

కుందుర్పి: మండలంలోని అపిలేపల్లిలో ఆంజనేయ


కుప్పకూలిన రథం

స్వామి రథోత్సవంలో అపశ్రుతి చోటు చేసుకుంది. భక్తులు రథాన్ని లాగుతున్న సమయంలో ఒక్కసారిగా విరిగిపడింది. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రథం చక్రాల మధ్య ఉన్న దూలం విరిగిపోవడంతో కుప్పకూలింది. అప్రమత్తమైన భక్తులు పరుగులు తీశారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన రథం కావడంతో చెక్కలు, దూలం తుప్పు పట్టి విరిగినట్లుగా సర్పంచ్ అతావుల్లా, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. రథం విరిగి పడడం గ్రామానికి అరిష్టమని, నివారణ పూజలు చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు.

శెట్టూరు మండలానికి రూ.45.86 లక్షల ప్రత్యేక నిధులు


త్వరలో మార్చనున్న లక్ష్మంపల్లిలో నివాస గృహాలపై ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ఇదే

కళ్యాణదుర్గం: శెట్టూరు మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎంపీ తలారి రంగయ్య రూ.45.86 లక్షల ప్రత్యేక నిధులు కేటాయించారు. గ్రామ పంచాయతీల్లో తాగునీటి ఎద్దడిని నివారణకు రూ.8.06 లక్షలు, తిప్పనపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ కనెక్షన్ల కోసం రూ.2.4 లక్షలు, లక్ష్మంపల్లిలో 11 కేవీ విద్యుత్ లైన్ మార్చేందుకు రూ.4.0 లక్షలు, మండల సమాఖ్య, ఆలయాల్లో శానిటరీ కాంప్లెక్స్‌లకు రూ.18 లక్షలు కేటాయించారు. ఎంపీ, మ్యాచింగ్ ఫండ్స్ ఆఫ్ స్వచ్ఛాంధ్ర నిధుల నుంచి మహిళా సమాఖ్య కార్యాలయంలో శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 లక్షలు, యాటకల్లు రామస్వామి ఆలయంలో శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 లక్షలు, గ్రంథాలయంలో శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 లక్షలు కేటాయించారు. రూ.13.76 లక్షలతో 640 ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయనున్నారు.

సంక్షిప్త సమాచారం

రూ.82 లక్షలతో గోదాము నిర్మాణం

కూడేరు: కూడేరులో జోడులింగాల సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద గోశాల పక్కన రూ.82 లక్షల వ్యయంతో కోఆపరేటివ్ బ్యాంక్ తరఫున మల్టీ పర్పస్ గోదామును నిర్మిస్తున్నారు. 1000 మెట్రిక్ టన్నుల వరకు సరుకు ఈ గోదాములో నిల్వ ఉంచే అవకాశం ఉంది. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు లేదా వర్షాలకు సరుకు దెబ్బతినకుండా ఈ గోదాములో నిల్వ ఉంచవచ్చు.

రేపు జగనన్న ఆరోగ్య సురక్ష

కూడేరు: కరుట్లపల్లిలో తిమ్మాపురం, కరుట్లపల్లి ప్రజల కోసం ఈనెల 27న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి లక్ష్మీనారాయణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి రాజుల దేవర

గుమ్మఘట్ట: మండలంలోని అడిగుప్పలో వెలసిన రాజులు దేవర సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు గ్రామస్తులు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉత్సవ విగ్రహాలను వేదావతి హగరిలో జలధికి తీసుకెళ్లి, ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళవారం పెద్ద ఎత్తున ఊరేగించనున్నారు.

మెగా కంటి వైద్యశిబిరం

ఉరవకొండ: స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో ప్రముఖ ఎల్‌వీ ప్రసాద్ ఐ హాస్పిటల్స్ తరఫున ఉరవకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కంటి శిబిరాన్ని అర్బన్ సీఐ తిమ్మయ్య ప్రారంభించారు. 250 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, 38 మంది శస్త్ర చికిత్సలకు ఎంపికైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎంసీ జయకృష్ణ తెలిపారు. లయన్స్ సభ్యులు సురేంద్ర, శ్రీరాములు, గణేష్‌బాబు, ఎంసీ నాగభూషణం, యేళ్ల ప్రభాకర్‌నాయుడు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరావు, గంగాధర్‌లు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

వజ్రకరూరు: కొనకొండ్ల ప్రభుత్వాస్పత్రి సమీపంలో ఆదివారం సాయంత్రం గడ్డివాములు కాలిపోయాయి. గ్రామానికి చెందిన రైతులు గోనపాటి శీనప్ప, మల్లికార్జున పశువులకు మేత (గడ్డి) కోసం గడ్డివాములు వేసుకున్నారు. ఆదివారం సాయంత్రం గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి.

హెచ్ఐవీపై అవగాహన

వజ్రకరూరు: మండల కేంద్రంలోని మెయిన్ సర్కిల్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు బృందాలతో వీధినాటకాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లింక్ వర్కర్ డీవీ నాగరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుండుమలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కళ్యాణదుర్గం: టీడీపీ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సాకే గురుమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడారు. మడకశిర టీడీపీ అభ్యర్థిగా మాదిగ కులానికి చెందిన డాక్టర్ సునీల్ కుమార్‌ను అధిష్టానం నియమించిందన్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కుమారుడు డాక్టర్ సునీల్ కుమార్‌లు మద్దతు కోరేందుకు గుండుమల తిప్పేస్వామి ఇంటికి వెళ్లగా, ఆయన తన అనుచరులతో వారిపై దాడి చేయించడంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సమాజంలో మాజీ ఎమ్మెల్యేకు, అతని కుటుంబ సభ్యులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.